## మోడీకి ఎమ్మెల్సీ దయాకర్ క్షమాపణ చెప్పాలి

**మేడ్చల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, వాటిని వెంటనే ఉపసంహరించుకుని ప్రధానికి క్షమాపణ చెప్పాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్, బిజెపి నేత హంస కృష్ణగౌడ్ అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లో నకిలీ గాంధీ కుటుంబం ప్రజల సొమ్మును అప్పనంగా కొట్టేసే ప్రయత్నాన్ని ప్రభుత్వ సంస్థలు ఈడి దర్యాప్తు చేస్తే ఆ కుటుంబ బానిస మనస్తత్వం కలిగిన అద్దంకి దయాకర్ దేశ ప్రధాని మోడీపై పిచ్చి ప్రేలాపనలు చేయడం హేయమైన చర్య అని ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాలు అందించి వారి మనసులు గెలవాలి అబద్ధాలు, కుట్రలు కుతంత్రాలతో చిల్లర వ్యాఖ్యలు చేసి ఏమీ సాధించలేరని అన్నారు. 130 కోట్ల మంది ప్రజలు గర్వంగా తమ ప్రధాని మోడీ అని చెప్పుకునే మహానేతపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## చౌదరిగూడలో అక్రమ నిర్మాణాలపై అధికారులకు కాంగ్రెస్ నేత ఫిర్యాదు

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ చౌదరిగూడ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబరు 867 బై 2లో ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు కె.వినోద్‌కుమార్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సర్వేనెంబరు 867 బై 2లోని ప్లాటు నెంబరు 132 బై 3, 132 బై 4లో ఎలాంటి పర్మిషన్లు లేకుండానే అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పోచారం మున్సిపల్ కమిషనర్‌తో పాటు మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు కాంగ్రెస్ నేత తెలిపారు. అధికారులు విచారణ జరిపి అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు కాంగ్రెస్ నాయకులు కె.వినోద్‌కుమార్ తెలిపారు.

## ఎంపిడివో నూతన భవన పనులకు ఎమ్మెల్యే పూజలు

-పాల్గొన్న కాంగ్రెస్ ప్రముఖులు



ఎంపిడివో భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**
నందిగామ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఎంపిడివో భవన నిర్మాణ స్లాబ్ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు చేసి స్లాబ్ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నందిగామ మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, డి.కుమార్‌గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, కాంగ్రెస్ సీనియర్‌నేత జిల్లా రామ్‌రెడ్డి, నందిగామ గ్రామకమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు, కాంగ్రెస్ నాయకులు చించేటి కృష్ణగౌడ్, బోమ్మగళ్ళ నర్సింలు, ఎర్రగారి రమేష్, రామస్వామిగౌడ్, బి.జంగయ్యగౌడ్, గంగిశెట్టి శ్రీశైలం, రాములు, తడకల జంగయ్య, కాంట్రాక్టర్ బిక్షపతి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

-ఆమనగల్లులో ముస్లింల ర్యాలీ

**ఆమనగల్లు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
వక్ఫ్ సవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపి చట్టం చేయడాన్ని నిరసిస్తూ ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం ముస్లింలు భారీనిరసన ప్రదర్శించారు. జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారితోపాటు ప్రధాన వీధుల గుండా ర్యాలీ చేపట్టి బిల్లును రద్దు చేయాలని నినాదాలు చేశారు. జామా మసీదులో మధ్యాహ్నా ప్రార్థనలు ముగిసిన తరువాత జామియా మజీద్ అధ్యక్షులు మహమ్మద్ మాసూమ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, ముస్లిం ప్రజలకు అన్యాయం చేసే వక్ఫ్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ సవరణచట్టం రాజ్యాంగ విరుద్ధమని, ముస్లింల హక్కులను కాలరాయడమేనని అన్నారు. భారత రాజ్యాంగం ముస్లింలకు కల్పించిన హక్కులను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం హరించడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగించి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. కాగా ముస్లిం ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ జానకిరామ్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయా మజీద్ అధ్యక్షులు గౌస్ మైనుద్దీన్, జానీభాయ్, సయ్యద్, సయ్యద్ మీర్, మైనార్టీ సోదరులు నయీమ్, జహంగీర్, జబ్బార్, మసూద్, బాబా, అలీమ్, అజీమ్, అజ్జు, కలీం, రజాక్, అల్తాఫ్, ఎజాస్, ఖాదర్, హైమత్, జాంగిర్‌అలీ, జావిద్, అఫ్జల్, అహ్మద్, ముజీబ్‌రహమాన్, జహంగీర్‌బాబా, అక్రమ్, ఖుద్దూస్, జాహంగీర్, సోహెబ్, అన్వర్, ఫరీద్, అబ్బాస్ పాల్గొన్నారు.

## నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు..

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం 2025 గురించి రైతులకు శనివారం అవగాహన కల్పించడం జరుగుతుందని తహసీల్దార్ సురేందర్ శుక్రవారం తెలిపారు. మండల పరిధిలోని రామంతపూర్ గ్రామంలోగల బద్దం మాణిక్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో మధ్యాహ్నాం 2:30 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి హాజరవుతున్నారని రైతులు ఆయాగ్రామాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

-మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్‌రెడ్డి




అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసిపి వెంకట్‌రెడ్డి

**శామీర్‌పేట్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్‌రెడ్డి అన్నారు. తూంకుంట పట్టణంలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాలులో శుక్రవారం ప్రజలకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలపై అవగాహన కోసం దృశ్యాత్మక కార్యక్రమం నిర్వహించారు. తూంకుంట విశ్వవిశ్వాని కళాశాల యాజమన్యం, విద్యార్థుల సహకారంతో ప్రజలకు రోడ్డు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్‌ఫోర్ట్ అథారిటీ సభ్యులు-తూంకుంట కాంగ్రెస్ అధ్యక్షులు బీమిడి జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట్ సిఐ శ్రీనాథ్, ఎస్ఐ దశరథ్, రామాలయం ధర్మకర్త వలందాసు మురళీగౌడ్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్‌రెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బాణాల జనార్ధన్‌రెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహ్మారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్‌యాదవ్, అధికార ప్రతినిధి మోత్కుల మల్లేశ్‌యాదవ్, ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు టి.ఆర్.రవీందర్‌గౌడ్, నక్క మల్లేశ్‌గౌడ్, సాయికిరణ్, హేమంత్‌సాగర్, మణిదీప్‌రెడ్డి, శేశాంత్, భానుచందర్, హరివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ అభియాన్ ర్యాలీ




ర్యాలీలో పాల్గొన్న టిజిఎఫ్‌సి చైర్మన్ ఫహీం, హరివర్ధన్‌రెడ్డి, వజ్రేశ్‌యాదవ్

**శామీర్‌పేట్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
తూంకుంట మున్సిపల్‌లో కాంగ్రెస్‌పార్టీ జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ అభియాన్‌ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగనిర్మాత అంబేద్కర్‌ను అవమానించేలా హోమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామాచేయాలని డిమాండ్‌చేస్తూ ఏఐసిసి, టిపిసిసిపిలుపుమేరకు జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ అభియాన్‌ర్యాలీ జరిపారు. తెలంగాణ ఫుడ్స్ కార్పోరేషన్ చైర్మన్- జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ అభియాన్‌సమన్వయకర్త ఎం.ఎ.ఫహీంతోపాటు మేడ్చల్ డిసిసిఅధ్యక్షులు, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు అంబేద్కర్‌విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీచైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులుయాదవ్, మేడ్చల్ ఏబ్లాక్‌అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్‌రెడ్డి, గుండ్లపోచంపల్లిమున్సిపల్‌అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, జవహర్ నగర్‌అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్, మూడుచింతలపల్లిమండల మాజీవైఎస్‌ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మాజీకౌన్సిలర్లు సింగిరెడ్డి మధుసూధన్‌రెడ్డి, సింగిరెడ్డి రజినివేణుగోపాల్‌రెడ్డి, మాజీసర్పంచ్ ఎద్ద నాగేశ్, మాజీఎంపిటిసి సింగిరెడ్డి ఇంద్ర, రామాలయంచైర్మన్ పెండెం లక్ష్మినారాయణ, బొమ్మక్ అజయ్, హరిగోపాల్, మురళీగౌడ్, జగదీష్‌గౌడ్, బిక్షపతి, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్‌యాదవ్, మురళీగౌడ్, మల్లేశ్‌యాదవ్, నాగమణి, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో దొంగల బెడద

-కాపలాగా కాలనీవాసులు..
-చిన్నారుల సైకిళ్లను సైతం వదలని చిల్లర దొంగలు..
-పట్టించుకోని పోలీసులు..



మణికంఠనగర్ కాలనీలో గస్తీ నిర్వహిస్తున్న కాలనీవాసులు

**వికారాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
దొంగలు..బాబోయ్ దొంగలు. ఈమాట వికారాబాద్ పట్టణంలో ఈమధ్య తరచుగా వినిపిస్తుంది. చిల్లరదొంగతనాలు మొదలుకుని, పెద్దదొంగతనాల వరకు పట్టాణాన్ని దొంగలు జల్లెడ పట్టేస్తున్నారు. దొంగలురెచ్చిపోవడంతో కాలనీవాసులు చేసేదిలేక కొంతమదియువకులు గస్తీలుకాస్తున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోనే జిల్లా ఎస్పీ కార్యాలయం, డిఎస్పీకార్యాలయం, స్థానికపోలీస్‌స్టేషన్ ఉన్నప్పటికీ దొంగలు మాత్రం జంకడం లేదు. ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేస్తే, పోలీసులుమాత్రం ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు. ఈమధ్య చెడ్డీగ్యాంగ్ వికారాబాద్ పట్టణంలో సంచరించిందని, ఓసిసిఫుటేజీ సోషల్‌మీడియాలో చక్కర్లుకొట్టింది. దీంతో పట్టణ ప్రజలకు రాత్రిపూట కునుకుతీయడమే కష్టంగా తయారైంది. కొన్నిరోజుల క్రితం పట్టణంలోని గంగారం కాలనీలో పెళ్ళికోసం రూ.3లక్షలు అప్పుచేసి ఇంట్లో తెచ్చి పెట్టుకున్నారు. అదేరోజు రాత్రి రూ. 3లక్షలనగదు దొంగలు ఎత్తుకెళ్ళారు. అదేవిధంగా ఎన్నెపల్లి పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో టీ ఫ్యాన్సిల్లా హోటల్లో దొంగతనం జరిగింది. జిల్లా ఎస్పీ కార్యాలయానికి కూతవేటు దూరంలోని మణికం ఠనగర్ కాలనీలో రెండు దొంగతనాలు జరిగాయి. అశోక్ అనేవ్యక్తి ఇంట్లో 14తులాల బంగారు ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్ళారు. దీంతో కొంతమంది కాలనీకి చెందిన యువకులు లాఠీలు చేతబట్టుకుని రాత్రంతా కాలనీలో కాపలాకాస్తున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో అయితే చెప్పక్కర్లేదు. ప్రతినిత్యం సెల్‌ఫోన్లు, ఇతరదొంగతనాలు జరుగుతుండటంతో ప్రయాణికులు సైతం బస్సు ప్రాంగణానికి వెళ్ళాలంటేనే జంకాల్సిన పరిస్థితినెలకొంది. ఈమధ్య ఫైర్‌స్టేషన్ దగ్గరలో ఉన్న ఓ ట్యుటోరియల్ ముందు 8వ తరగతి చదువుతున్న విద్యార్థికి సంబంధించిన సైకిల్‌ను పట్టపగలే గుర్తుతెలియని వ్యక్తి ఎత్తుకెళ్లాడు. ఈవిషయమై సిసి ఫుటేజిలను సదరు విద్యార్థి తండ్రి సేకరించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్ళాడు. ఠాణాలో ఉన్న పోలీసులు ఫిర్యాదుదారునిపట్ల దురుసుగా మాట్లాడారు. గీ..డొక్కు సైకిల్‌కికూడా ఫిర్యాదు స్వీకరిస్తారా..అంటూ ఎగతాళిచేశారు. దీంతో ఆఫిర్యాదు దారుడు చేసేది ఏమీలేక వాట్సాప్ గ్రూపుల్లో సైకిల్ ఎత్తుకెళ్ళిన వీడియోలను, ఇతర వివరాలను పోస్టు చేసి, ఆచూకీ తెలిస్తే తనకు ఫోన్ చేయాలని వేడుకున్నాడు. ఇప్పటికైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో దొంగలబెడదనుంచి ప్రజలను కాపాడాలని, సామాన్యుల ఫిర్యాదుల పట్ల సానుకూలంగా వ్యవహరించేలా తగుచర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## భూ సేకరణను అడ్డుకున్న భూ బాధితులు

-పోలీసులతో రైతుల వాగ్వాదం



పోలీసుల ఎదుట నిరసన చేపడుతున్న భూ బాధిత రైతులు

**కొడంగల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
పరిహారం చెల్లించకుండానే తమ భూములను పోలీసులతో అధికారులు సేకరించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ భూబాధితులు భూసేకరణను అడ్డుకొని పోలీసులతో వాగ్విదానికిదిగిన సంఘటన శుక్రవారం మండలపరిధిలోని అప్పాయిపల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సిఎం రేవంత్‌రెడ్డి స్వంత నియోజకవర్గం కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్19 ప్రభుత్వభూమిలో రాష్ట్రప్రభుత్వం మెడికల్, వెటర్నరీ కళాశాలల నిర్మాణాలకు భూసేకరణ చేపట్టింది. కాగా దశాబ్దాలకాలంగా ఆసర్వేనెంబర్‌లోని భూమిలో కొంతమందిరైతులు సాగుచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం సర్వేనెంబర్19లోని రైతులకు నష్టపరిహారంగా రూ.10లక్షలు ఇచ్చి భూ సేకరణ చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. కాగా ఏడాదికావస్తున్నా రూ.5లక్షలుమాత్రమే రైతులకుచెల్లించి మిగతాడబ్బులు ఇవ్వకపోగా పోలీసు బలగాలతో బలవంతంగా భూసేకరణ చేపట్టడంతో ప్లకార్డులు పట్టుకొని రైతులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా పలువురు రైతులుమాట్లాడుతూ కొంతమంది అధికారపార్టీకి చెందిననేతలు అధికారుల సహాయంతో 19 సర్వేనెంబర్‌లో అక్రమంగా పేర్లు నమోదుచేసుకొని రూ.1కోటి ప్రభుత్వపరిహారాన్ని కొల్లగొట్టారని రైతులు ఆరోపించారు. పరిహారం చెల్లించక తమను భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా పోలీసు బలగాలతో భూసేకరణకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన భూములను తిరిగి ఇందిరమ్మ రాజ్యంలో లాక్కుంటారా అంటూ రైతులు ప్రశ్నించారు. పరిహారం చెల్లించకుండా బలవంతంగా భూసేకరణకు పాల్పడితే కోర్టును ఆశ్రయిస్తామని రైతులు హెచ్చరించారు. రైతుల నిరసన విషయం తెలుసుకున్న కొడంగల్ ఎస్సై భూబాధితరైతులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి తగిన న్యాయం చేస్తామని నచ్చజెప్పడంతో రైతులు తమనిరసను విరమించారు. ఇదిలావుండగా పరిస్థితి ఇలాగే కొనసాగితే అప్పాయి పల్లి లడాయి మరోలగచర్లగా మారనుందని గ్రామస్థులు పేర్కొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు వ్యవసాయరంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తుందని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రైతు సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు సాహసోపేతమైన పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలుచేస్తున్నారని, తెలంగాణలో రైతుకు కాంగ్రెస్‌ప్రభుత్వం వెన్నెముకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ, రైతుభరోసా, సన్నవడ్లకు బోనస్ వంటి పథకాలు అందుకు నిదర్శనమని ఆయన ఉదహరించారు. ఆమనగల్లు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలుకేంద్రాన్ని మార్కెట్‌కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహ్మా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డిలతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమధాన్యాన్ని వరికొనుగోలు కేంద్రాలలో విక్రయించుకుని లబ్ధిపొందాలని సూచించారు. సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు అందిస్తున్న ప్రజాపాలనలో తెలంగాణరైతాంగం వ్యవసాయరంగం పట్ల భరోసా పెంచుకుని ధీమాతో సాగు చేపడుతున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి అభిప్రాయం వ్యక్తంచేశారు. రైతుకు ఇబ్బందులు, అసౌకర్యం కల్గకుండా వరికొనుగోలుకేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, కండె పాండురంగయ్య, డోకూరి ప్రభాకర్, వెంకటేశ్, అంజయ్య, తాళ్ళ రవిందర్, నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, జక్కు అనంతరెడ్డి, పర్వతాలు, ఖాదర్, మల్లేశ్ నాయక్, తదితరులు ఉన్నారు.

## ప్రజలకు ఎప్పటికీ సేవలందిస్తా

-మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి




చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడుతాయని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బైపాస్-ఓఆర్ఆర్ చౌరస్తాలో శుక్రవారం ఆయన చలివేంద్రాన్ని ప్రారంభించారు. మల్లారెడ్డి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో ఇక్కడ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిఎంఆర్ హెల్త్‌సిటీ చైర్మన్ డాక్టర్ చామకూర భద్రారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రజలకు మజ్జిగను గ్లాసులలో పోసి సరఫరా చేశారు. ప్రతి సంవత్సరం వేసవిలో చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికుల దాహార్తిని తీర్చుతున్నామని తెలిపారు. తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ మాజీచైర్మన్ భాస్కర్‌యాదవ్, పోచారం మున్సిపల్ మాజీచైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, మాజీ వైఎస్‌చైర్మన్లు నానావత్ రెడ్డియానాయక్, పలుగుల మాధవరెడ్డి, బోడుప్పల్, ఘట్‌కేసర్, పోచారం, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, మందడి సురేందర్‌రెడ్డి, నాగులపల్లి రమేశ్, ప్రధానకార్యదర్శులు పన్నాల కొండల్‌రెడ్డి, నల్లవెల్లి శేఖర్, సహకార సంఘం మాజీ చైర్మన్లు డొంకెన బిక్షపతిగౌడ్, సార శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిగూడలో గృహిణి అదృశ్యం

**మొయినాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
నాగిరెడ్డిగూడ నివాసి గృహిణి అదృశ్యమైన సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాగిరెడ్డిగూడలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదుదారుడు సునీల్‌బహదూర్(45) ఇచ్చిన ఫిర్యాదుతో తనభార్య మనీషా, వృత్తి గృహిణి(25) గత కొద్దిరోజులుగా భార్యాభర్తల మధ్య తరుచుగా కుటుంబంలో చిన్నచిన్న గొడవలు ఇద్దరిమధ్యలో చోటుచేసుకున్నాయని, శుక్రవారం ఉదయం 4 గంటల సమయానికి అతని భార్య మనీషా వారికొడుకు రెండు సంవత్సరాలు కల కుమారుడిని తీసుకొని వెళ్లిపోయిందని, బంధువుల వద్ద, చుట్టుపక్కల ఎక్కడ వెతికినా తన ఆచూకీ లభ్యం కాలేదని శుక్రవారం మొయినాబాద్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## హత్యకు కుట్ర.. రెక్కీ కేసులో ఐదుగురు రిమాండ్

-పరారీలో మరో ఇద్దరు నిందితులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
ఆస్తి కోసం తమ్ముడిని హత్య చేయించేందుకు అక్క, భావలు కుట్ర పన్ని కిరాయిముఠాతో రెక్కి నిర్వహించిన సంఘటనలో నలుగురు నిందితులతో పాటు మైనర్ బాలుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ సిఐ పందిరి పరుశురాం తెలిపారు. మేడ్చల్ జిల్లా రాచకొండ కమిషనరేట్ ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈకేసు వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌లోని ఈశ్వర్ ఇంటి ముందు రెండు బైక్‌లపై నలుగురు వ్యక్తులు మాస్కులు ధరించి అనుమానస్పదస్థితిలో తిరుగుతుండగా అటుగా నడుచుకుంటూ వస్తున్న సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ చిరంజీవి గమనించి వారిని ప్రశ్నించాడు. దీంతో నలుగురు స్పందించకుండా అనుమానంగా ప్రవర్తించడంతో వారి మొబైల్‌ఫోన్లు తీసుకొని తనిఖీ చేయగా బాధితుడు ఈశ్వర్‌కు చెందిన ఇల్లు, కుటుంబం, కారు (టిఎస్08జివై-8045) ఫోటోలు ఉన్నాయి. ఇదిచూసిన మెదబోయిన రమేశ్, కొప్పుల మాధవరెడ్డి, బద్దం బుచ్చిరెడ్డి, మణెమ్మ తదితరులు వచ్చి నలుగురిని ఫోటోలకు సంబంధించి ప్రశ్నించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. నలుగురు అనుమానితులను పోలీసులు ప్రశ్నించడంతో ఆస్తి కోసం ఈశ్వర్‌ను హత్య చేసేందుకు అతని అక్క లావణ్య, బావ శ్రీనివాస్‌లు పన్నిన కుట్ర బయట పడింది. టోలిచౌకికి చెందిన కిరాయి దుండగులు బాబాషేక్ సాహిల్ (20), ఎండి.ఇర్ఫాన్ (20), ఎండి. అర్బజ్ అలియాస్ అబ్బు ( 17), ఎండి.సల్మాన్ (18)లను పోలీసులు అరెస్ట్ చేశారు. అంకుశాపూర్‌కు చెందిన బోనాల పెంటయ్య ప్రభుత్వ ఉద్యోగం చేసి పదవి విరమణ పొందాడు. పెంటయ్యకు ఒక కూతురు లావణ్య, ఇద్దరు కుమారులు రాజశేఖర్, ఈశ్వర్‌లు ఉన్నారు. 2009లో కూతురు లావణ్యను హైదరాబాద్ కొండాపూర్ మసీద్ బండకు చెందిన మేడ్చల్ శ్రీనివాస్‌కు ఇచ్చి వివాహంచేశారు. తండ్రి పెంటయ్య ఆస్తి కోసం రిటైర్ట్‌మెంట్ అయిన తరవాత వచ్చిన పిఎఫ్ డబ్బులు తమకు కూడా ఇవ్వాలని లావణ్య, శ్రీనివాస్‌లు ఈశ్వర్‌తో తరచుగా గొడవ పడుతుండేవారు. ఈక్రమంలో 2019లో ఈశ్వర్ తన అక్క లావణ్య పేరు మీద ఒక ఎకరం భూమిని రిజిస్ట్రేషన్ చేశాడు. 2020లో లావణ్య, శ్రీనివాస్‌లు ఈశ్వర్ ఇంటికి వచ్చి ఇంకా ఆస్తి ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో పాటు కుటుంబసభ్యులను కొట్టడంతో ఈశ్వర్ ఎదురుదాడి చేయగా వారు ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో రాజశేఖర్, ఈశ్వర్‌పై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. దీంతో అతనిపై కక్ష్య పెంచుకున్న అక్కాబావలు ఈశ్వర్ కుటుంబాన్ని అంతం చేయాలని నిర్ణయించుకొని కిరాయి వ్యక్తులకు డబ్బులు ఇచ్చి పంపించారు. ఈశ్వర్ ఇచ్చిన ఫిర్యాదుతో ఆరుగురిపై కేసు నమోదు చేయగా గురువారం నిందితులు మేడ్చల్ శ్రీనివాస్, ఎండి.ఇర్ఫాన్, సాహిల్‌బాబా షైక్, ఎండి.సల్మాన్‌లతో పాటు బాల నిందితుడు ఎండి.అర్బాజ్ అలియాస్ అబ్బులను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేయగా ఈకేసులో మరో నిందితురాలు మేడ్చల్ లావణ్య, సమీర్‌లు పరారీలో ఉన్నారని తెలిపారు. నిందితుల నుంచి ఒక బైక్ (ఎపి23జె-6152), రెండు మాస్కులు, మూడు మొబైల్‌ఫోన్లు, నాలుగు సర్జికల్ మాస్కులు, రెక్కీ కోసం డబ్బులు ఇచ్చిన స్క్రీన్‌షాట్ కాపీలను స్వాధీనం చేసుకున్నారు. మల్కాజ్‌గిరి డిసిపి పద్మజారెడ్డి, ఏసిపి చక్రపాణిల పర్యవేక్షణలో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరుశురాం బృందం కేసును దర్యాప్తు చేసి నిందితులను రిమాండ్ చేశారు.

## అనుమానాస్పదస్థితిలో కార్మికుడు మృతి

**మేడ్చల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
ప్రైవేట్ ఆస్పత్రిలో అనుమానస్పద స్థితిలో ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలోని ఇటీవల నూతనంగా ప్రారంభమైన జైత్ర ఆస్పత్రిలో ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన హన్సిహ్ (22) మరో ఇద్దరు కార్మికులతో కలిసి 45 రోజులుగా వెలివేషన్ పనులు చేస్తున్నాడు. ఆస్పత్రి పై అంతస్తులో హన్సింగ్ చనిపోయి ఉన్నాడని ఆస్పత్రి యాజమాన్యం పోలీసులు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి అతను రెండు మూడు రోజుల క్రితమే చనిపోయాడని అతను విద్యుత్ షాక్‌తో మృతి చెంది ఉంటాడన్న అనుమానం వ్యక్తం చేశారు. మరో ఇద్దరు కార్మికులు ఇటీవల ఇతర ప్రాంతంలో పని చేయడానికి వెళ్లారు. కాగా కార్మికుడు మృతిచెంది రెండు మూడు రోజులైనా ఆస్పత్రి యాజమాన్యం చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని స్థానికంగా కలకలం చెలరేగింది. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జెరూసలేం ప్రేయర్ చర్చ్‌లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు

**కెపిహెచ్బి కాలనీ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** గుడ్ ఫ్రైడే సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ శంషుగూడ లోని జెరూసలేం ప్రేయర్ చర్చ్ లో పాస్టర్ రాజు ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రార్థన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరయ్యారు.

## కార్మికులకు వాటర్ బాటిల్స్ పంపిణీ...



వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు

**వివేకానంద కాలని ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు నగరానికి అవార్డులు తీసుకురావడంలో వారి పాత్ర కీలకమని సత్ సేవ సంస్కృతి ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీనివాసరావు పేర్కొన్నారు. సత్ సేవ సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానంద డివిజన్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు వాటర్ బాటిల్స్‌ను ఆయన శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజం నిద్రలేవకముందే నగరంలో ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్య పారిశుద్ధ పరిరక్షణలో నిత్యం సేవలు అందిస్తున్నారని కొనియాడారు. పారిశుద్ధ కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. పారిశుద్ధ నిర్వహణ పరిశుభ్రతలో కార్మికుల పనితీరు గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్ సేవ సంస్కృతి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యదర్శి రామ్మోహన్ రావు, సలహాదారులు మహేష్ గౌడ్, సభ్యులు సాయి, సుహాస్, నరేష్, జర్నలిస్టులు నాగరాజు యాదవ్, ఎల్లకొండ జయకుమార్ గుప్తా, హరి తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసిన నేతలు



మంత్రి కొండ సురేఖను కలిసిన నేతలు

**కంటోన్మెంట్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ నార్త్ లాలాగూడ కు చెందిన కాంగ్రెస్ ఓబీసీ ప్రధాన కార్యదర్శి యం మోహన్ ఆర్ సుందర్ రాజన్ వెంకటేష్ యాదవులు శుక్రవారం రాష్ట్రమంత్రి కొండ సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు నార్త్ లాలాగూడ రైల్వే క్వార్టర్స్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీర హనుమాన్ దేవాలయంలో వచ్చే నెలలో జరిగేవేడుకలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు.


## శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి సుగంధ ద్రవ్యాలు, పంచామృతములతో అభిషేకం



మండపారాధనం, లక్ష్మీగణపతి హోమం, రుద్ర, దేవి, నవగ్రహాది, హోమాలు నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** చిక్కడపల్లి బాపూనగర్ శ్రీ రాజరాజేశ్వర దేవాలయం 41 వార్షికోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం చక్రమేరు శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి సుగంద ద్రవ్యాలు, ఫలరసముల పంచామృతములతో అభిషేక కార్యక్రమాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులకు మండపారాధన, లక్ష్మీగణపతి, దేవి హోమం, అమ్మవారి మూల మంత్ర హోమం, పూర్ణాహుతి, విశేష ఆశీర్వచనం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తుల సామూహిక అభిషేకం, ఊరేగింపు, నందికోల సేవ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్,.బిజెపి డివిజన్ అద్యక్షులు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్,దామోదర్, శ్రీకాంత్, పి.నర్సింగ్ రావు, ఆలయ కమిటీ సభ్యులు అందోల్ రాజు, మహేష్, సాయి పాల్గొన్నారు. కాగా 19న మధ్యాహనం అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుంది. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది.

## ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వినియోగదారులకు సేవలు అందించాలి



విద్యుత్ ఉద్యోగికి అంబేద్కర్ ఎక్స్‌లెన్సి అవార్డు అందచేసి సన్మానం

**బేగంబజార్,ఏప్రిల్ 18ప్రభాతవార్త:** విద్యుత్ సంస్థలో ఉద్యోగిగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వినియోగదారులకు అత్యున్నతమైన సేవలను అందించినందుకు గుర్తించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎక్స్‌లేన్సి అవార్డును అంతడుపుల వేణుకు అందచేసి సన్మానించారు.దక్షిణ తెలంగాణ విద్యుత్ సంస్థ 1104 కార్మిక సంఘానికి అధ్యక్షులుగా కొనసాగుతూ గత 20 సంవత్సరాలుగా విద్యుత్ కార్మికుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.రాజ్యాంగ విలువలకు అనుగుణంగా సమాజంలో ప్రజల సమానత్వంకోసం,మానవతా ప్రమాణాల కోసం పాటుపడుతున్న అంతడుపుల వేణును ప్లానింగ్ కమీషన్ చైర్మన్ చిన్నారెడ్డి,కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి,ప్రముఖ ఉపన్యాసకులు దేవజ్ఞశర్మలు శాలువ కప్పి సన్మానించి ఎక్స్‌లేన్సీ అవార్డును అందచేశారు.ఈకార్యక్రమంలో నవకళ వేధిక అద్యక్షులు మల్లికార్జునరావు,మాజీ సెట్విన్ డైరెక్టర్ ఎస్.ధన్‌రాజ్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు

## నవ్యనాటక సమితి కళారంగసేవ అపూర్వం : ఉపసంచాలకురాలు వసుంధర



చైత్రచంద్రిక అభినయ శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్న వసుంధర, స్వప్నసుందరి, సుధామాల, విజయకుమార్ తదితర అతిథులు

**నాంపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** ఆరున్నర దశాబ్దాలకుపైగా భారతీయ శాస్త్రీయ సంగీత నృత్య కళారంగాల్లో కళాకారులకు, ముఖ్యంగా యువ కళాకారుల ప్రతిభకు పట్టంకడుతూ ప్రోత్సహిస్తున్న నవ్యనాటక సమితి కళారంగ సేవ అపూర్వం అనితరసాధ్యమని తెలంగాణ రాష్ట్ర ఖజానా లెక్కలశాఖ ఉప సంచాలకురాలు జి.వసుంధర అన్నారు. ప్రముఖ సంస్థ నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో నేటి నుండి 20 వరకు ప్రఖ్యాత నాట్యాచారిణి పద్మభూషణ్ విధుషీ స్వప్నసుందరిచే 3రోజులపాటు ఔత్సాహికులకు చైత్ర చంద్రిక పేరున అభినయంలో శిక్షణా శిబిరాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన జి.వసుంధర్ విధుషీ స్వప్నసుందరి, నృత్యగురువులు నిష్టల సుధామాల, ఇందిరా హేమ, మధుమతి కులకర్ణి, మాధవీమాల, ఎం. లక్ష్మిమానస, సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, బాలాజీశర్మ, కన్నారావులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. ఈ అభినయ శిక్షణా శిబిరాన్ని స్వప్నసుందరి స్వయంగా నిర్వహించడం, అరుదైన సాహిత్యాంశాన్ని ఎంపిక చేసుకొని అభినయంలో మెళకువలు నేర్పించడం యువకళాకారులకు లభించిన అరుదైన అపూర్వ సదవకాశమని, ఈ శిబిరంలో పాల్గొంటున్న యువ నృత్యకళాకారులందరికి శుభాకాంక్షలు తెలిపారు. నృత్యసాహిత్యాంశాలకు తగిన విధంగా అందరికీ అర్థమయ్యే రీతిలో అభినయించడం చాలా ముఖ్యమని విధుషీ స్వప్నసుందరి అన్నారు. సరికొత్త విషయాలను ఆశక్తితో శ్రద్ధగా నేర్చుకోవాలని, యువ కళాకారులందరూ నిరంతర కృషి, సాధనతో భవిష్యత్తులో లబ్ధప్రతిష్టులు కావాలని ఆమె ఆకాంక్షించారు. ముందుగా స్వాగతోపన్యాసంలో సుధామాల శిక్షణా శిబిరం వివరాలను విశదీకరించారు. నృత్యగురువులు ఇందిరాహేమ, మధుమతి, మాధవీలత, లక్ష్మిమానసలు కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.

## ఏడాది పాటు దేశవ్యాప్తంగా భూదాన ఉద్యమ వజ్రోత్సవాలు



సమావేశంలో మాట్లాడుతున్న వెదిరె అరవింద్‌రెడ్డి

**సైఫాబాద్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** భూమి లేని గ్రామీణ నిరుపేదలకు సాధికారతను తీసుకు రావడం కోసం పోచంపల్లిలో భూదాన ఉద్యమం ప్రారంభించి 75 ఏళ్ళు జరిగిన సందర్భంగా వజ్రోత్స వాలను నిర్వహిస్తున్నామని అఖిల భారత సర్వోదయ మండలి జాతీయ అధ్యక్షుడు వెదిరె అరవింద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూదాన భూదాత వెదిరె రామ చంద్రారెడ్డి కొడుకు వెదిరె ప్రోమోతిష్ చంద్రరెడ్డి, అఖిల భారత సర్వసేవ సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షుడు తోలుపునురి కృష్ణగౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఆచార్య వినోబా భవే పోచంపల్లిలో భూదాన ఉద్యమాన్ని ప్రారంభించిన అనంతరం మొదటిగా మామ తాత సామాజిక కార్యకర్త, భూస్వామి వెదిరె రామచంద్రారెడ్డిని కలిసి భూమని దానం చేయమని అభ్యర్థించగా మొదటగా వంద ఎకరాలు, ఆ తరువాత 800 ఎకరాలు, చివరికి మరొక వంద ఎకరాల భూమిని దానం చేశారని గుర్తు చేశారు. కొందరు భూఅక్ర మార్కులు వెదిరె రామ చంద్రరెడ్డి కుటుంబ సభ్యులపేర్లు చెప్పి భూదాన భూములను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వారిపైన న్యాయమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల ఎకరాల భూమిని వారు సేకరించడం జరిగిం దని, అప్పటి ప్రభుత్వాలు భూదాన యజ్ఞ బోర్డును ఏర్పాటు చేసి కొంత మేరకు భూదాన భూములను పంపిణి చేశారని, కాగా గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కొంత భూమి అన్యాక్రాంత అయ్యిందని ఆరోపించారు. ఇప్పటికి మిగిలి ఉన్న కొంత భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం రక్షించి, తక్షణమే భూదాన యజ్ఞ బోర్డును ఏర్పాటు భూమిలేని నిరుపేదలకు పంచాలని, అక్రమణకు గురైన భూమిని కూడా ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలని కోరారు.

## లంబాడితండాలో డబుల్‌బెడ్ ఇళ్ల ప్రాంగణంలో పనిచేయని లిఫ్టులు

-నూతన లిఫ్టులు ఏర్పాటు చేయా :అరవింద్‌కుమార్ యాదవ్



లంబాడితండలో డబుల్‌బెడ్ ఇళ్ళ ప్రాంగణంలో పనిచేయని లిఫ్టులను పరిశీలిస్తున్న యువజన కాంగ్రెస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ యాదవ్

**చిక్కడపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి లంబాడితండలో ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్ ఇళ్ళ నిర్మాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లిఫ్ట్‌లు నాసికంగా వేయడం మూలంగా అనునిత్యం మొరాయించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఎం.అరవింద్‌కుమార్‌యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఈ డబుల్‌బెడ్‌రూమ్ నిర్మాణ సముదాయం వద్ద లిఫ్ట్‌లు ఏర్పాటు చేయడం అవికూడా నాసిరకంగా వాటిని ఏర్పాటు చేయడం వల్ల అనునిత్యం మరమ్మత్తులు చేయడానికే సమయం సరిపోతోందని, ఎన్నిసార్లు రిపేర్లు చేసినా ఫలితం లేకుండా పోతోందని విమర్శించారు. ఇప్పటివరకు లిఫ్టుల మరమ్మత్తుల కోసం లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయని, వీటిని భవన సముదాయంలో ఉంటున్న వారే భరిస్తున్నారని, ప్రస్తుతం ఇకముందు భరించే స్తోమత లేని పరిస్థితి ఉందన్నారు. దాదాపు తొమ్మిది అంతస్తులతో నిర్మితమైన ఈ భవనంలో దాదాపు వెయ్యి మంది వరకు నివసిస్తున్నారని, చిన్న పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఉన్నారని, లిఫ్టులు పనిచేయకపోవడం వల్ల అన్నివర్గాల వారు ఇబ్బందులు పడుతున్నారన్నారన్నారు. లిఫ్టులు పనిచేయకపోవడం వల్ల పై అంతస్తులకు నడిచివెళ్లలేక బంధువుల ఇళ్ళకు వెళ్లాల్సిన దయనీయస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే కొత్త లిఫ్టులను వెంటనే ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రామానుజాలరెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత నవీన్ నాయక్ అంజి యాదవ్,హరి ,సంతోష్,రవి ,సురేష్,సంజు,చందు,రాము,రవి,రాజేష్ పాల్గొన్నారు.

## కూలిన ప్రహారీ గోడ.. వ్యక్తి మృతి..

**పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

ప్రహారీ గోడ కూలడంతో అక్కడే పని చేస్తున్న ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పేట్ బషీరా బాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దూల పల్లిలోని మహాలక్ష్మీ లేఅవుట్ రోడ్డులో గల కాజీఎస్సీన్స్ బిల్డింగ్ పనులు చేపడుతుండగా అక్కడ ప్రమాదవశాత్తు ప్రక్క బిల్డింగ్ కాంపౌం డ్ వాల్ కూలడంతో అక్కడే పని చేస్తున్న బొల్లి చెన్నయ్య (55) మృతి చెందాడు. మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సోషల్ మీడియాకు బానిస కావొద్దు

-కూతురును మందలించిన తల్లిదండ్రులు

-మనస్థాపానికి గురై ఇంటి నుంచి వెళ్ళిపోయిన బాలిక

**హైదరాబాద్,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:**

ఎప్పుడు చూసినా సోషల్ మీడియాలో మునిగి తేలుతున్నావని తల్లిదండ్రులు మందలించడంతో ఓ బాలిక ఇంట్లోంచి వెళ్లిపోయింది. ఈఘ టన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని సయ్యద్‌నగర్‌లో నివాసం ఉంటున్న బాలిక(16) ఏడోతరగతిలో చదువు ఆపేసి ఇం ట్లోనే ఉంటోంది. గత కొన్నేండ్లుగా ఇన్‌స్టా గ్రామ్, స్నాప్ చాట్, వాట్సాప్ తదితర సోషల్ మీడియాలో అకౌంట్స్ పెట్టుకున్న బాలిక ఎప్పుడు చూసినా చాటింగ్ చేస్తుండడంతో పా టు వీడియోలు చూస్తోంది.ఈ విషయాన్ని గమనించిన తల్లిదండ్రులు పలుమార్లు నిలదీసినా అలవాటు మానుకోలేదు. ఈ క్రమంలో రెండ్రోజుల క్రితం మరోసారి కుటుంబసభ్యులు సోషల్ మీడియాకు బానిస కావొద్దని సూచిం చారు. దీంతో మనస్థాపానికి గురైన బాలిక ఎవరికీ చెప్పకుండా ఇంట్లోంచి వెళ్లిపోయింది. ఈ మేరకు బాలిక కుటుంబసభ్యులు బంజా రాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కులం పేరుతో దూషణ.. కేసు నమోదు చేసిన పోలీసులు..

**పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

కులం పేరుతో దూషిస్తూ విచక్షణ రహితంగా దాడి చేసిన ఆరుగురిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదైన సంఘటన పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుండ్ల పోచంపల్లి ప్రాంతానికి చెందిన జి కిరణ్ యాదవ్ తన భార్య వినితలకు కుటుంబ కలహాలతో గత కొన్ని రోజుల నుండి విడాకుల విషయంపై సికింద్రాబాద్ ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దాఖలు చేసుకున్నారు. అయితే ఈ విషయంలో రాజీ కుదురించేందుకు బాధితురాలు వినిత తన స్నేహితురాలైన అనీషాకు తెలిపింది. దీంతో అనీషా సోదరుడు అఫ్జల్‌గంజ్ ఉస్మాన్ సాహి ప్రాంతానికి చెందిన జె.తరుణ్ కుమార్ (26)కి విషయాన్ని తెలపడంతో ఇద్దరి మధ్య రాజి కుదిరించేందుకు గుండ్ల పోచంపల్లిలోని కిరణ్ యాదవ్ ఇంటికి మార్చి 26న రాత్రి వెళ్ళాడు. అదే సమయంలో కిరణ్ యాదవ్‌తో పాటు తన అనుచరుడు కలిసి మూకుమ్మడిగా తరుణ్ కుమార్‌పై కట్టెలతో అర్ధ నగ్నంగా చేసి విచక్షణ రహితంగా దాడి చేస్తూ నోటి పదజాలతో కులం పేరుతో దూషిస్తూ సెల్ ఫోన్ లో వీడియో తీసుకుంటూ కొట్టారు. బాధితుడు ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం ఆలస్యంగా ఈనెల 13న పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కిరణ్ యాదవ్‌తో పాటు మరో ఐదుగురు తన అనుచరులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమ నిర్మాణాలు ఎమ్మెల్యే అనుచరులవే!

-విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలి

-ఎమ్మెల్యేకు కాంగ్రెస్ యువనేత యుగంధర్ రెడ్డి సూటి ప్రశ్న



బాలనగర్ లో వెలసిన అక్రమ నిర్మాణం

**కెపిహెచ్బి కాలనీ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం వచ్చిందంటే కాంగ్రెస్ నాయకులు ఎగేసుకుని వెళ్లి ఇండ్లు కట్టే వాళ్లపై ఫిర్యాదులు చేసి లక్షల రూపాయలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, లేదంటే కూల్చివేయిస్తున్నారని, ఇదంతా అధికారుల ప్రోద్బలంతో నడుస్తోందన్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన ఆరోపణలు అవాస్తవమని, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేది స్వయంగా కూకట్పల్లి ఎమ్మెల్యేనేనని, దొంగే దొంగా... దొంగా... !అని అరిచినట్లు ఉందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. అనుచరుల అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేయడానికి వెళితే ఎమ్మెల్యే బతిమిలాడి వెనక్కు వచ్చేయమని ప్రాధేయపడటం సిగ్గుచేటు అన్నారు. బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే అనుచరులైన సతీష్ అరోరా, డేవిడ్, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిలు అక్రమ నిర్మాణాలను కడుతున్నారని, వాళ్లపై ఫిర్యాదులు వెళ్లేసరికి, పుండు మీద కారం చల్లినట్లు కాగానే అక్రమంగా నిర్మించిన భవనాలను అధికారులు సీజ్ చేస్తున్నారని, లేదంటే అడిగినంత లక్షల్లో డబ్బులు ఇవ్వాలని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారని, అధికారులు కూడా కుమ్మక్కయ్యారని లేనిపోని మాటలు ఎమ్మెల్యేకు చెప్పి ఎక్కించి, ఎమ్మెల్యేను ఉసిగొలిపారని తీవ్రంగా విమర్శించారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నవాళ్లు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించింది ఎవరో ప్రజలకు తెలుసు అన్నారు.

## బార్ అసోసియేషన్ జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహించాలి

-హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్



నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ వార్షిక దినోత్సవ సభలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

జూనియర్ న్యాయవాదులకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమినార్లను నిర్వహించి న్యాయవాద వృత్తిలో వారు తగిన నైపుణ్యం పొందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నాగేష్ అన్నారు. నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రాంగణంలో మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ వార్షిక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జస్టిస్ బీమపాక నాగేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులు వృత్తిలోని మేలుకువలు నేర్చుకోవడానికి సీనియర్ న్యాయవాదుల సలహాలు తీసుకోవాలన్నారు. నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి ఇటీవల నూతనంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన రవిశంకర్ అతని కార్యవర్గానికి సభకు పరిచయం చేస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు గంధం గురుమూర్తి, దిలీప్ కుమార్ జైస్వాల్, సురేందర్ రావు ఉమామహేశ్వరరావు, నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా సిబిఐ, ఎసిబి కోర్టుల న్యాయమూర్తి టి రఘురాం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ ఎం.రామచందర్‌రావు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు జితేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, డి.వెంకటేష్,పి.వెంకటేశ్వర్, అబ్దుల్ ఖదీర్, కొండూరు వినోద్‌కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఆలేటి యాదగిరి, సురేఖ దీప్ సింగ్, భానుచంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## అంజన్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌పై బిజెపి నాయకులు ఫిర్యాదు



ఛత్రినాక సిఐ వర ప్రసాద్‌కు బిజెపి నాయకులు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**చార్మినార్,ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లపై ఛత్రినాక పోలీస్ స్టేషన్ సిఐ వర ప్రసాద్ వర్మకు శుక్రవారం ఫిర్యాదు చేశామని భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లి శివ చంద్రగిరి తెలిపారు.భారత ప్రధాన మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయటం దుర్మార్గమని,వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఛత్రినాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని శివ చంద్రగిరి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెవైఎం నాయకులు,ఉపాధ్యక్షులు అర్జున్,కార్యాలయ కార్యదర్శి సచిన్,సాయి కుమార్,సాకేత్,ఆకాష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పులిపాటి ఉమాదేవి మృతి పట్ల పలువురు సంతాపం

**చార్మినార్,ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్) మాతృమూర్తి పులిపాటి ఉమాదేవి (60)గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ గురువారం మృతి చెందారు.పులిపాటి ఉమాదేవికి భర్త,ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె కలరు. ఉమాదేవి మరణ వార్త తెలియగానే తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.పలువురు ఆమె మృత దేహంపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.శుక్రవారం పాతబస్తీ పురానాపూల్ శ్మశానవాటికలో ఉమాదేవి అంత్యక్రియలు జరిగాయి.

## వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు నిరసనలు




చార్మినార్ సమీపంలో ముస్లింలు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**చార్మినార్,ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** పాతబస్తీలో శుక్రవారం మధ్యాహ్నం కొంత మంది ముస్లిం యువకులు వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.కాగా గత శుక్రవారం కూడ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు ప్ల కార్డులు పట్టుకుని నిరసన వ్యకంచేసిన విషయం విధితమే.మక్కామసీదులో శుక్రవారం మధ్యాహ్నం ప్రార్థనలు జరిగిన అనంతరం మక్కామసీదు నుంచి మొగల్‌పుర వెళ్లె రహదారిలో కొంత మంది ముస్లింలు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. పాతబస్తీలోని డబీర్‌పుర దర్వాజతో పాటు దారుషిఫా మైదానం వద్ద ముస్లింలు ప్ల కార్డులు పట్టుకుని వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించు కోవాలని నినాదాలు చేశారు.చార్మినార్,మీర్‌చౌక్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడు ముందు ఉంటా

**అఫ్జల్‌గంజ్,ఏప్రిల్ 18ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకుగాను ఎల్లప్పుడు ముందు ఉంటానని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మునకుంట్ల ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయనజాంబాగ్ డివిజన్ పరిధిలోని కట్టెలమండి,బిజెపి రాష్ట్ర కార్యాలయం లైన్,మజీద్ గల్లీ,కోజాస్ కాలని తదితర బస్తీలలో పొంగిపోర్లుతున్న డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం జలమండలి అధికారులను సమాచారం అందించిఎయిర్ టెక్స్ మిషన్ అక్కడికి రప్పించి పొంగిపోర్లుతున్న డ్రైనేజీ పనులను చేయించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా మురుగునీరు ఏరులై పారుతుందన్నారు. మురుగు నీటి ద్వారా వ్యాపిస్తున్న దుర్వాసన పీల్చలేక ఇబ్బందుల పాలవుతున్నట్లు చెప్పారు.ఆన్‌లైన్‌లో ఎన్ని ఫిర్యాదు చేసిన పట్టించుకోవకపోవడంతో స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే జలమండలి అధికారులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలను చేపట్టినట్లు చెప్పారు.ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ తాను ప్రజా జీవితంలో 30 ఏళ్ల నుండి ప్రజల మధ్యలో ఉంటున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డుగ్రహీతలను సత్కరించిన స్పీకర్



**అత్తాపూర్ ఏప్రిల్ 18,ప్రభాతవార్త :** డా. బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్ సర్కిల్‌కి సంబంధించిన పలువురు సంఘ సేవలను గుర్తించి వారికి "దళిత రత్న "పురస్కారాలు అందించింది.శుక్రవారం ఈ అవార్డు లను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా దాసరి సత్యనారాయణ. ఎస్.లక్ష్మణ్ రావు. తోట హరి నర్సింహా. పంబల జనార్ధన్ . మల్లపల్లి శ్రీశైలం . పత్యర నర్సింహాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. వరి లలిత్. పత్యర రాజు. డా, వేము వందనం .రజినీగౌడ్. గొడుగు సంజీవ. కొత్తపల్లి సంతోష్. మల్కారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మికలోకం ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి

**సైఫాబాద్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** మేడే స్ఫూర్తితో ప్రధాని నరే ంద్రమోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధాలను తిప్పికొట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెర్లికంటి సత్యం కార్మికలోకానికి పిలుపునిచ్చారు. శుక్రవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఎఐటియుసి మేడే వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడారు. ప్రపంచ కార్మిక ఐక్య పోరాట దినోత్సవమైన మేడే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కార్మిక చట్టాల కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు నిర వ్హహించేందుకు కార్మికులు సిద్ధం కావాలని వారు కోరారు. ఒక వైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నప్పటికి ప్రభుత్వంలో ఏలాంటి చలనం లేదని, ధరలకు అనుగుణంగా కార్మిక వర్గం జీవించడానికి ఉపాధి పొందే పారిశ్రామిక సంస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.డి.యూసఫ్, ఎస్.బాల్‌రాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, నాయకులు వి.ఎస్.బోస్, ఏసురత్నం, ఎస్.విలాస్, తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

**హైదరాబాద్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేసే సింగూరు మూడవ దశకు విద్యుత్తు సరఫరా చేసే 132 కెవి పెద్దాపూర్ వద్ద టిజి ట్రాన్స్ కో అధికారులు మరమ్మతు, జలమండలి లీకేజీ పనులు చేపట్టారు. ఈ పనుల కారణంగా పలు రిజర్వాయర్ ప్రాంతాల్లో.. నీటి సరఫరాలో రాత్రి 11 గంటలవరకు పలు చోట్ల పూర్తిగా అంతరాయం కలుగుతుంది. పలు చోట్ల లోప్రెజర్‌తో నీటి సరఫరా జరగుతుందన్నారు. ఓ అండ్ ఎం డివిజన్ 6లో బంజారాహిల్స్, సోమాజిగూడ, జూబ్లిహిల్స్, తట్టిఖాన, ఎర్రగడ్డ, వెంగల్‌రావునగర్, ఎస్.ఆర్.నగర్, ఫతేనగర్, ఎల్లారెడ్డిగూడ, ఎస్పిఆర్‌హిల్స్, బోరబండ ప్రాంతాలు, ఓ అండ్ ఎం డివిజన్ 9 పరిధిలో కేపీహెచ్‌బీ కాలనీ, బాలాజీ నగర్, కూకట్‌పల్లి, బాలానగర్, మూసాపేట, భారత్ నగర్, మోతీనగర్, గాయత్రీ నగర్ ప్రాంతాలు ఉండగా, ఓ అండ్ ఎం డివిజన్ 15 పరిధిలోని కొండాపూర్, డోయెన్స్ కాలనీలు ఉన్నాయి. ఓ అండ్ ఎం డివిజన్ 17 పరిధిలో మయూరినగర్, హఫీజ్‌పేట్ ప్రాంతాలు, ఓ అండ్ ఎం డివిజన్ 3 పరిధిలోని షేక్ పేట్, భోజగుట్ట రిజర్వాయర్ ఉన్నాయి. ఓ అండ్ ఎం డివిజన్ 18 పరిధిలో మణికొండ, నార్సింగి, మంచిరేవుల ప్రాంతాలు ఉన్నాయి. అంతరాయం ఏర్పడనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో నేడు అవగాహన సదస్సు..

**నిజాంపేట్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త** ఒకే దేశం ఒకే ఎన్నిక వికసిత్ భారత్ కోసం అనే కార్యక్రమంపై నేడు ఉదయం 11 గంటలకు ప్రగతి నగర్, శ్రీకృష్ణ గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మీ సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విచ్చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరు ఈ అవగాహన సదస్సులో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## నేడు భూభారతి పై మండల సమావేశం



తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగార్జున

**తలకొండపల్లి ఏప్రిల్ 18, ప్రభాతవార్త;** తలకొండపల్లి మండల కేంద్రంలో ఈనెల19నశనివారం భూభారతి పై మండల సమావేశం నిర్వహిస్తున్నట్లు తలకొండపల్లితాసిల్దార్‌నాగార్జునతెలిపారు. గురువారం నాడు తలకొండ పల్లిమండలకేంద్రంలోనితాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని అన్నిశాఖల అధికారులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో నూతనంగా భూభారతి పోర్టల్‌ను ప్రవేశపెట్టినందున మండలంలో భూభారతిపై మండలస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈసమావేశానికి జిల్లాకలెక్టర్ నారాయణ రెడ్డి, స్థానిక ఎంఎల్ఏకసిరెడ్డినారాయణరెడ్డిలు ముఖ్యఅధితులుగా హాజరై తున్నందున మండలంలోని రైతులు అందరూ పాల్గొనాలని ఆయన తెలిపారు. దేవకి గార్డెన్ ఫంక్షన్ హాల్లోమధ్యాహ్నం2.30గంటలకుసమావేశంని ర్వహి స్తున్నందున అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎంపీడీవోశ్రీకాంత్,డిప్యూటీ తాహసీల్దార్ సంతోష్‌తోపాటు అయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన



గ్రామ నాయకులందరూ శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి ఏప్రిల్ 18,ప్రభాతవార్త;**

తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలో కోట మైసమ్మ గుడిపునర్నిర్మాణానికి శుక్రవారంనాడు గ్రామస్తుల సమక్షంలో శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన కసిరెడ్డి యాదిరెడ్డి స్వచ్ఛందంగా గుడి పునర్నిర్మాణానికి ముందుకు రావడంతో గ్రామంలోని నాయకు లందరూ పాల్గొని కొబ్బరికాయలుకొట్టిశంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని కోట మైసమ్మ గుడి శిథిలావస్థకు చేరుకుందని ఆగుడినిపునర్నిర్మాణం చేపట్టేందుకు పూను కున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ దాత కసిరెడ్డి యాదిరెడ్డి, కసిరెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అల్వాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు విజయేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ నరేష్, గ్రామస్తులు తిరుమణి విష్ణు గౌడ్, వెంకటరెడ్డి, దరువుల శంకర్, ఈశ్వర్‌గౌడ్, కాశన్న గౌడ్, నరేందర్, ఔర్ చింతల అంజయ్య, తిరుమణి రాములయ్య మార్చేమల్లయ్య, కృష్ణగౌడ్,రామచంద్రయ్య,రాజు, పాండు, రజనీకాంత్ ,సుక్కలయ్యగౌడ్,శేఖర్,వాడేకృష్ణ,గోపాల్,రమేష్, దయాకర్, సుజువా ,మల్లయ్యగణేష్,అక్కల అంజయ్య, దశరథ, కుమారి లింగం, తిక్కల జంగయ్య,రామయ్య,తిక్కలమల్లయ్య,శీను, యాదయ్య,ప్రవీణ్, సురేష్‌తో పాటు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

**జిల్లేడుచౌదరి గూడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**

కేంద్రరాష్ట్రప్రభుత్వాలుఎన్నికలలోప్రజలకుఇచ్చినహామీలన్నీ నెరవేర్చాలన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య అన్నారు. శుక్రవారం జిల్లేడు చౌదరి గూడ వనంపల్లి, చౌదరి గూడెం గ్రామాలలో సిపిఐ గ్రామ శాఖసమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమల పరుస్తున్న ఏ ఒక పథకం అర్హులై న పేదలకు అందడం లేదని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇ చ్చిన ఆరుగారింట్లో ఏ ఒక్కటి సరిగ్గా అమలు పరచడం లేదని ఆయన అన్నారు. ఉపాధిహామీ కూలీలకు కూడా డబ్బులు చెల్లించడం లేదని పేర్కొన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలుఇచ్చిన హామీలు అమలు చేయక పోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలోసిపిఐమండలకార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్, కృష్ణ,ఎండి షబ్బీర్,చిన్నయ్య,నరసమ్మ,యాదమ్మ, పాపయ్య, వీరేశం, రాములమ్మ చంద్రయ్య కిష్టయ్య లక్ష్మమ్మ లింగయ్య పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో వేడుకగా గుడ్ ఫ్రైడే



మేడ్చల్ పట్టణంలో సిలువతో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవ సమాజం

**మేడ్చల్,ఏప్రిల్ 18.ప్రభాతవార్త :**

మేడ్చల్‌లోగుడ్‌ఫ్రైడేను క్రైస్తవ సోదరులు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో సెయింట్ జోసఫ్ చర్చి నుండి కేఎల్ఆర్ వెంచర్ మీదుగా పట్టణ వీదుల్లో సిలువతో క్రైస్తవ సమాజం ర్యాలీ నిర్వహించారు. అదే విదంగా పట్టణంలోని సీఎస్ఐ చర్చి, వెస్లీ చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు సర్వశక్తిమంతుడైన దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్‌చర్చి సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈకార్యక్రమంలోసెయింట్‌జోసఫ్‌చర్చి అసిస్టెంట్ పారిష్ పూజారి అంథోనీ, ఫాదర్ మాథ్యూ, ఫాదర్ ప్రాన్సిస్, చర్చీ కమిటీ సభ్యులు, ప్రెస్‌బైటర్ ఇన్‌చార్జ్ రెవరెండ్ ఎంజే ప్రభాకర్, చర్చికమిటి సభ్యులు పసులా ఆదం, సుబ్రమణ్యం,శ్రీధర్, ఏసుదాస్, కార్యదర్శి స్వామి దాస్, కోశాధికారి సురేందర్, విద్యాసాగర్, ప్రాపర్టీ సెక్రటరీ భాస్కర్ క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

కొండాపూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో శనివారం కరెంట్ పనులు, కొత్త సేవలు విడుదల చేస్తున్న కారణంగా కరెంట్ గంట సేపు ఉండదని ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. కొండాపూర్ 11 కేవీ డొమెస్టిక్ ఫీడర్ పరిధిలోని కొండాపూర్‌లో ఉదయం 10గంటల నుంచి 10:30 గంటల వరకు, బాలాజీనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని బాలాజీనగర్‌లో ఉదయం10గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అంకుశాపూర్ 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి ఎన్ఎఫ్‌సీనగర్ ఫీడర్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్‌లో ఉదయం 11 గంల నుంచి మధా హ్నం 12 గంటల వరకు, ఘట్‌కేసర్ 33/11 కెవి ఉపకేంద్రం పరిధిలోనిఎన్ఎఫ్‌సీనగర్11కెవిఫీడర్‌లోని బుగ్గానగర్, అంబేద్కర్‌నగర్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు, అంకుశాపూర్ ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి చందుపట్లగూడ ఫీడర్ పరిధిలోని మర్రిపల్లిగూడ, చందుపట్లగూడెంలో మధ్యాహ్న 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

# పూర్వ విద్యార్థినిల ఆత్మీయ సమ్మేళనం

**ఆమనగల్లు,ఏప్రిల్18, ప్రభాతవార్త:**

ఆమనగల్లు పట్టణం శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో శుక్రవారం పూర్వ విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా జరిగింది. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకుచెందిన 2000-01 విద్యాసంవత్సరం పదవ తరగతి చదువుకున్న విద్యార్థినులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిపోయిన ఆనాటి విద్యార్థినులు ఆత్మీయ సమ్మేళనంకు తరలివచ్చారు. దాదాపు25 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఆత్మీయ సమ్మేళనం పండగ వాతావరణం తలపించింది.

ప్రేమ అనురాగాలను పంచుకోవడమే కాకుండా చిన్ననాటిజ్ఞాపకాలనుగుర్తు చేసుకుంటూసరదా గడిపారు. ఆనాటిఉపాధ్యాయులు అనంతరెడ్డి, బాలబ్రహ్మం ఎలిజాబెత్, శోభారాణి,శ్యామలదేవి,బుచ్చమ్మ,పద్మలను ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి పూర్వ విద్యార్థినులు తమ గురువులను ఘనంగా సన్మాని ంచుకున్నారు. వారితో ఉన్న సానిహిత్యాన్ని,చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఆత్మీయ సమ్మేళనంతో వేదిక వద్ద పండుగ వాతావరణం కనిపించింది. పాతికసంవత్సరాల తరువాత కలుసు కోవడం ఆనందంగా ఉందని సంబురపడి పోయారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థినులు, ఉన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా పరిషత్ బాలికలు

## కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం విక్రయించాలి



**దోమ.ఏప్రిల్18 ప్రభాతవార్త.** ప్రభుత్వంఏర్పాటు చేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు వరిదాన్యంను తీసుకువచ్చి విక్రయించు కోవాలని దోమమండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు దోమ మండల పరిదిలోని రాకొండ గ్రామములలో ప్రభుత్వ వరిదాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూరైతులు పండించిన వరి దాన్యంను ప్రైవేటు వ్యాపారుల దగ్గర అమ్ముకోనినష్టపోకుండాప్రభుత్వంప్రారంబించిన దాన్యం కొనుగోలుకేంద్రాలలో మద్దతుధరకుఅమ్ముకొని లాభపొందాలని సూచించారు .రైతులు ఎలాంటి ఇబ్బందులుపడకుండాసంచులువెంటనేఅందించి,దాన్యం నుకొనుగోలు చేయాలని డిసిఎంఎస్ అదికారులనుకోరారు. డిసిఎంఎస్‌అదికారిశ్యాం సుందర్ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ సినియర్‌నాయకులురాఘవేందర్‌రెడ్డి,బంగ్ల యాదయ్య గౌడ్, రమేశ్‌గౌడ్,యువజననాయకులుశ్రీకాంత్‌రెడ్డి, రాకొండ మాజి సర్పంచులు వెంకటయ్య,లక్ష్మయ్య,మాజిసైనికఉద్యోగి గురునాద్‌రెడ్డి,రైతులు పాల్గోన్నారు.

## శాంతి సందేశంతో గుడ్ ఫ్రైడే వేడుకలు



ఫాతిమాపూర్‌లో శిలువతో ఊరేగింపు

**కొత్తూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**

కొత్తూర్ పురపాలక పరిధిలోని ఫాతిమాపూర్ కాలనీలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలు క్రైస్తవులు ఆధ్యాత్మికంగా ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు శిలువ మోసిన సంఘటనను స్మరించుకుంటూ కాలనీలో శిలువయాత్ర నిర్వహించారు. భక్తులంతా ప్రార్థనలు చేయడం, బైబిల్ పదాలను పఠించడం, పాటలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించడం జరిగింది. సమూహంగా ఏసు శిలువను మోస్తూ ఊరేగింపు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు మాట్లాడుతూ....ఏసుక్రీస్తు మనపాపాలకు ప్రాయశ్చిత్తంగా శిలువపై మరణించారు. ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ గుడ్‌ఫ్రైడే రోజును ఘనంగా జరుపుకుంటున్నా మన్నారు. ఫాదర్ సైమన్‌రెడ్డి, మాజీవార్డుసభ్యు అల్‌బీన్‌రెడ్డి, చర్చీ కౌన్సిల్ సభ్యులు దిలీప్‌రెడ్డి, మాల్లారెడ్డి, జైపాల్‌రెడ్డి, వినయ్, చార్లెస్‌రెడ్డి, గ్రామస్తులు లౌర్డ్‌రెడ్డి, యాగారెడ్డి, మథియాస్ రెడ్డి, బాల్‌రెడ్డి, పదీప్‌రెడ్డి, పవీణ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఇన్నారెడ్డి, ఆరోగ్యరెడ్డి, బాలశోరెడ్డి, భాస్కర్‌రెడ్డి,కాలనీవాసులు ఉన్నారు.

## అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం

**పాపన్నపేట,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన ముగ్గురు అనాధ పిల్లలకు దుబ్బాక శ్రీసద్గురు స్వామి సమర్థ మహారాజ్ తరఫున శుక్రవారం రూ. 11 వేల ఆర్థిక సహాయం అంద చేసినట్లు కొత్త విషాంత్‌గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా కొత్తవిషాంత్ గుప్తా మాట్లాడుతూ స్వామి సమర్థ మహారాజ్ ఆర్థిక సహాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తూరి స్రవంతి శ్రీనివాస్, మధు, పిల్లల మేనమామ కమలాకార్ చంద్రమోహన్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రోహిత్‌రావు కొనుగోలు కేంద్రాల వసతులపై ఆరా తీశారు. వరి కాకుండా ఇతర పంటలు సాగు చేస్తున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కాంటాలు, తేమ యంత్రాలు, రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు ఉన్నాయా, లేవా అని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆరా తీశారు. అనంతరం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

## భక్తి, శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు



కొండాపూర్ హెరోబు చర్చీలో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చీల్లో ఉదయం నుంచే క్రైస్తవులు సాముహికప్రార్దణలుచేశారు. ఘట్‌కేసర్‌మున్సిపల్‌కొండాపూర్‌లోని హెరోబు పార్దణమందిరం,పట్టణంలోనిగాస్పెల్‌లోకల్‌చర్చీ,ఫిలదెల్ఫియాచర్చీ, బాలాజీ నగర్,గాంధీనగర్,ఎన్ఎఫ్‌సీనగర్,అవుషాపూర్, అంకుశాపూర్, ఎదులాబాద్, మాదారం,మర్రిపల్లిగూడ,లింగాపూర్‌తదితరచోట్లగుడ్‌ఫ్రైడే భక్తితో జరుపు కున్నారు. ఏసుక్రీస్తును శిలువ వేసిన సమయంలో పలికిన 3 మాటలను మతపెద్దలు వివరించారు. గాస్పల్‌లోకల్ చర్చీలో ప్రత్యేక శిలువపై పడుకున్న ఏసుక్రీస్తు ఏడు మాటలను మతపెద్దలు వివరించారు. ఈసందర్భంగా చర్చీల ఆవరణలో మజ్జిగను పంపిణీ చేశారు.

## గుడ్‌ఫ్రైడే వేడుకలు

**షాబాద్,ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని శుక్రవారం షాబాద్ మండలంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా షాబాద్, మరియాపూర్, మద్దూర్, కేషవగూడ, పోలారం, సర్దార్ నగర్, చందన్ వెల్లి, పోతుగల్, నగర్ గూడా, మద్దూర్, నగర్ కుంట, బోనగిరిపల్లి, గ్రామంలోని చర్చిలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

### రూ.10 లక్షల ఎస్సి సబ్ ప్లాన్ నిధులతో నిర్మాణం

**షాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** షాబాద్ మండల కేంద్రంలోని చెర్లగూడ గ్రామములో శుక్రవారం నూతన సీసీ రోడ్లను రూ.10 లక్షల ఎస్సి సబ్ ప్లాన్ నిధులతో నిర్మాణం గ్రామస్తులతో కలసి ప్రారంభించినట్లు మాజీ ఉప సర్పంచ్ కండ్లపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ మల్లేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ తనయుడు కౌకుంట్ల రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శ్రీనివాస్, మోహినుద్దీన్, గ్రామస్తులు జానంపేట శివరాజ్ గౌడ్, చొక్కంపేట ఆంజనేయులు, దేవరపల్లి అంజయ్య, కౌకుంట్ల భూపతి రెడ్డి, చొక్కంపేట రాజు, బలవంత్ రెడ్డి, లింగాల జంగయ్య, రాములు, నవీన్, కుమార్, ప్రవీణ్, శేఖర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైను పనులకు శ్రీకారం

**అమీన్‌పూర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** మంచినీటి సరఫరాలో శాశ్వత పరిష్కారానికి చేపట్టిన పైప్ లైన్ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోనీ బంధంకొమ్ము శ్రీధం హిల్స్‌కాలనీలో 160/110 ఎంఎం హెచ్‌డిపి మంచి నీటి సరఫరా పైప్ లైన్ పనులను శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవిలో ఉన్నా, లేకున్నా ప్రజలకు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి.జీ.ఎం చంద్రశేఖర్, ఏ.ఈ. పూర్ణేశ్వరీ, మాజీ కౌన్సిలర్ బిజిలి రాజు, కొల్లూరు గోపాల్, మాజీ కో ఆప్షన్ మెంబెర్ చౌటకురి మహిపాల్ రెడ్డి, దాసు యాదవ్, సురేందర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

**కొల్చారం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లోని ఎల్కతుర్తిలో లక్షలాది మందితో నిర్వహించే రజతోత్సవ సభకు ప్రజలందరూ భారీ సంఖ్యలు హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ ఐకాన్ రవితేజరెడ్డి ఉన్నారు. శుక్రవారం కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామంలో ఛలో వరంగల్ గోడపత్రికను పైతర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవితేజ రెడ్డి మాట్లాడుతూ మన ఇంటి పార్టీ, మనకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పది సంవత్సరాల పాలనలో దేశంలో మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడు కోవాలని, కేసీఆర్ నాయకత్వం మనకు శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళిగౌడ్, సంతోష ఎల్లేశం, మాజీ ఎంపిటిసి ఆదం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆంజనేయులు, సుధాకర్ ఉన్నారు.

## కుకింగ్ గ్యాస్ కంపెనీలో అవగాహన

**సదాశివపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** అగ్ని మాపక వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని హమ కుకింగ్ గ్యాస్ కంపెనీలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫైర్ అధికారి బిక్షపతి, ఎల్ఎఫ్ అబ్దుల్ మున్ఆఫ్, డ్రైవర్ ఆపరేటర్ మహమ్మద్ తయ్యబ్, ఫైర్ మ్యాన్ మహమ్మద్ అష్ట, చైతన్య కుమార్, రవీందర్, సాయికుమార్, గ్యాస్‌గోడౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌పార్టీ రజితోత్సవ సభకు తరలి రండి

**ఘట్‌కేసర్,ఏప్రిల్18,ప్రభాతవార్త:**

ఈనెల27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్‌పార్టీ రజితోత్సవ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా వరంగల్‌లో ఆదివారం భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఘట్‌కేసర్ బైపాస్ రహదారి పక్కన శుక్రవారం ఎమ్మెల్యే మల్లారెడ్డి బీఆర్ఎస్‌పార్టీ రజితోత్సవ సభ పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్రంలో గత 16 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు కాక ఇబ్బందులు పడుతున్నారని మల్లారెడ్డి విమర్శించారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అన్ని విధాలా ప్రయోజనం కల్గిందని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈకార్యక్రమంలో సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, మాజీ వైఎస్‌చైర్మన్లు నానావత్ రెడ్డియానాయక్, పలుగుల మాధవరెడ్డి, బోడుప్పల్, ఘట్‌కేసర్, పోచారం, మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్,



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మల్లారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు

మందడి సురేందర్‌రెడ్డి, నాగులపల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శులు పన్నాల కొండల్‌రెడ్డి, నల్లవెల్లి శేఖర్, సహకార సంఘం మాజీ చైర్మన్లు డొంకెన బిక్షపతిగౌడ్, సార శ్రీనివాస్‌గౌడ్, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 27న జరిగే బిఆర్ఎస్ సభను విజయవంతం చేయండి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి ఏప్రిల్ 18 ,ప్రభాతవార్త;** భారత రాష్ట్ర సమితి ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ జిల్లాలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సమావేశాన్ని విజయవంతం చేయాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండలం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీ ఈనెల 27న పెద్ద ఎత్తున రజోత్సవ సమావేశాన్ని నిర్వహిస్తున్నందున మండలంలోని అన్ని గ్రామాల టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై సభన్ విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జయమా వెంకటయ్య, విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, లింగం గౌడ్ , గౌడ సంఘం మండల అధ్యక్షులు కుమార్ గౌడ్, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీశైలం యాదవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న చేస్తున్న కృష్ణమాచారి

**మాడ్గుల ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మాడ్గుల మండల పరిధిలోని అర్కపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులకు శుక్రవారం పలువురు ఆలయ నిర్మాణం కోసం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ముక్కురోజు కృష్ణమాచారిఆలయంలోనిటైల్స్ కాంపౌండ్‌వాల్‌లోని బండలు వేయిస్తానని చెప్పారు. వాటికిఖర్చు సుమారుగా 3,50,000 అవుతుందని అంచనావేసి ఆలయకమిటీ సభ్యులకు డబ్బులు అందజేశారు. సందర్భంగా వారి కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ప్రతి ఒక్కరు ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీదండు శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ దండువెంకటయ్యగౌడ్, దండుశ్రీనివాస్‌గౌడ్,కృష్ణగౌడ్‌బిక్షపతి గౌడ్,రాములు గౌడ్ దండు తిరుపతయ్య గౌడ్, దశరథ గౌడ్ కాటంమయ్య గౌడ్ శేఖర్ గౌడ పాల్గొన్నారు. మహిళాసంఘాలఅభివృద్ధికి ప్రభుత్వంకట్టుబడి ఉంది..

## మహిళా సంఘం భవనానికి భూమి పూజ



మహిళా సంఘం భవనానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

**దుద్యాల్,ఏప్రిల్18, ప్రభాతవార్త:** ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందని కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో మహిళా సంఘాల భవనం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేకరకాలపథకాలుఅమలుచేస్తుందని అన్నారు. ఉచిత బస్సుతో మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. అలాగే వ్యాపారరంగాల్లో మహిళలు రాణించాలని వ్యాపార అవకాశాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడుభీములు,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మల్లేష్, నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

**మొయినాబాద్,ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**

మొయినాబాద్ మున్సిపాలిటిలో నేడు శనివారం అజీజ్‌నగర్, నాగిరెడ్డి గూడలకు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు, మొయినాబాద్ మండల ఏఈ భానోతు హము తెలిపారు, శుక్రవారం ఆయన వార్త పత్రికతో మాట్లాడుతూ అజీజ్‌నగర్ 11కేవి యొక్క సబ్‌స్టేషన్ నుండి సప్లై జరిగే విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు పెరిగి, అడ్డుగా ఏర్పడి, వీస్తున్నటువంటి గాలులకు తగిలి ప్రజలకు నిత్యం విద్యుత్ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ముందస్తుగా అడంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి విద్యుత్ తీగలను సరిచేయాలని, శనివారం సమయం అజీజ్‌నగర్ 11 కెవి, ఉదయం 10 గంటల నుండి మధ్యహ్నం 1 గంటల వరకు, 11కెవి. శ్రీనిధి 1 మధ్యహనం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగనున్నట్లు తెలిపారు, ఇట్టి విషయం పై గ్రామస్తులు ప్రతి ఒక్కరు సహకరించాలని, విద్యుత్ అంతరాయం కలిగే గ్రామాల్లో ముందస్తుగావారువారియొక్క విద్యుత్ అవసరతలను చేసుకోవాలని కోరారు,

## హైదరాబాద్- శ్రీశైలం రహదారిని విస్తరించండి



కేంద్రమంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఆచారి

**ఆమనగల్లు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి 765 ను నాలుగు వరుసల కు విస్తరించి అభివృద్ధి పరచాలని జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యుడు టి ఆచారి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. హైదరాబాద్ నగరంలోని మంత్రి కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆచారి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు జాతీయ రహదారి విస్తరణ ఆవశ్యకతను వివరించి అభివృద్ధికి తోడ్పాటు అందించి ప్రమాదాలను అరికట్టాలని కోరారు. మిక్కిలి సంఖ్యలో పెరిగిన వాహనాల రాకపోకలతోజాతీయరహదారి పై ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని, అనేకమంది రోడ్డు ప్రమాదాలలో క్షతగాత్రులుగా మిగిలిపోయారని ఆచారి కేంద్రమంత్రికి వివరించారు. ఈ మేరకు విస్తరణను కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు
**-వేలాంగిణి కాలనీలో సామూహిక ప్రార్థనలు**



ఏసుక్రీస్తు మరణఘట్టన్ని వేషదారణలో చూపిస్తున్న దృశ్యాలు

**శంషాబాద్ ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
గుడ్ ఫ్రైడే సందర్భంగ శంషాబాద్ పట్టణంలోని వేలాంగిణి కాలనీలోని దేవాలయంలో శుక్రవారం ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏసుక్రీస్తు మరణఘట్టమును యువతీయువకులు కన్నులకు కట్టినట్లుగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రజలందరూ భక్తితో పవిత్ర శుక్రవారం కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయగురు జాన్‌పాల్ మాట్లాడుతూ క్రీస్తు మరణముద్వారా ఈలోకమునకు రక్షణకలిగినదని తెలియజేశారు. ఏసుక్రీస్తు శిలువలో మరణించుటద్వారా ఈలోకానికి పాపము నుండి విముక్తికలిగి తద్వారా ప్రజలందరికీ రక్షణచేకూరిందని వివరించారు. క్రీస్తు మరణమును జయించి తిరిగి ఉత్థానమునొందునని క్రైస్తవులు విశ్వసిస్తున్నట్లు జాన్ పాల్ పేర్కొన్నారు. క్రీస్తు శిలువలో మరణించినట్లు ప్రదర్శించిన ఘట్టంలో చక్కగా నటించిన తుమ్మ సంపత్‌రెడ్డి, గాలి ప్రకాష్ రెడ్డి తదితరులను క్రైస్తవ సోదరులు అభినందించారు.

## బిఆర్ఎస్ రజతోత్సవానికి సన్నద్ధం కావాలి


రజతోత్సవం గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

**నవాబుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించతలపెట్టిన బిఆర్ఎస్ 25 వసంతాల రజతోత్సవానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని బిఆర్ఎస్ శ్రేణులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి అధ్యక్షతన స్థానిక లక్ష్మారెడ్డి గార్డెన్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వరంగల్‌లో నిర్వహించే సమావేశానికి హాజరయ్యే కార్యకర్తలు రాకపోకడల విషయంలో సమన్వయంపాటించాలని విధిగా నిబంధనలను పాటించాలన్నారు. మండలంనుండి నిర్దేశించినకార్యకర్తలు హాజరుకావాలని సూచించారు. పరిమితమైన వాహనాలు కేటాయించిన తరుణంలో అధిష్ఠానం అభీష్టం మేరకు వ్యవహరించాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు జి.నాగేందర్‌గౌడ్, గౌరవ భరత్‌రెడ్డి, మహిళావిభాగం అధ్యక్షురాలు రాణిగౌడ్, ప్రధానకార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి, కార్మికవిభాగం రాష్ట్ర నాయకుడు విజయ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్లు శాంతకుమార్, పురుషోత్తం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కావలి రాజు, బిసి సెల్ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, జామ చంద్రం, ప్రచార కార్యదర్శి సుధాకర్, మానిక్‌రెడ్డి, ముకుంద్‌రెడ్డి, వినోద్‌కుమార్, నాగేశ్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజికవేత్త వెంకన్నబాబుకు డాక్టరేట్


డాక్టరేట్‌ను అందుకున్న కొమ్ము వెంకన్నబాబు

**షాద్‌నగర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
షాద్‌నగర్ పట్టణానికి చెందిన సామాజికవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ కొమ్ము వెంకన్నబాబుకు గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ తరుఫున ఆయనకు ఈ గౌరవం లభించింది. హైదరాబాద్‌లోని నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏషియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ, స్ఫూర్తి అకాడమీ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా వెంకన్నబాబుకు డాక్టర్‌రేట్ అవార్డు అందుకున్నారు. లయన్స్ క్లబ్, నేషనల్ హ్యూమన్ రైట్స్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కన్స్యూమర్ ఫోరం ద్వారా సామాజిక సేవ, వైద్య సేవలు, జర్నలిజం, యువత అభివృద్ధి వంటి విభాగాల్లో కొమ్ము వెంకన్నబాబు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. కరోనా సమయంలో పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వెంకన్నబాబు సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆకుల రమేష్ మాట్లాడుతూ డాక్టర్ వెంకన్నబాబు సేవా దృక్పథం, ప్రజల పట్ల నిబద్ధత, విలువలతో కూడిన జీవనశైలి ఆయనను ఈ గౌరవానికి అర్హుడిని చేశాయని పేర్కొన్నారు. డాక్టర్ వెంకన్నబాబు స్పందిస్తూ ఇన్నేళ్లగా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా చేస్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ రూపంలో గుర్తింపు రావడం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు తమ స్థాయిలో సమాజ అభివృద్ధి తోడ్పడవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన యూనివర్సిటీకి, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టు కెపిని సన్మానించిన యువనేత


కెపిని సన్మానిస్తున్న యువ నేత ఎపి మిథున్‌రెడ్డి, తదితరులు

**షాద్‌నగర్ రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ చేతుల మీదుగా 2024-2025 సంవత్సరానికిగాను రాష్ట్రస్థాయి ఉత్తమజర్నలిస్టు బహుముఖ ప్రజ్ఞాశాలి అవార్డును అందుకున్న షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజాపాష (కెపి)ని మహబూబ్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ యువనేత ఏపి మిథున్‌రెడ్డి తదితరులు ఘనంగాసన్మానించి అభినందనలు తెలియజేశారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వర్‌రెడ్డి స్వగృహంలో ఏపి మిథున్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, విక్రమ్ రెడ్డి, మైనార్టీ సీనియర్‌నేత జమ్రుద్‌ఖాన్ తదితరులు కెపిని సన్మానించారు. మిథున్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిజంలో గొప్పవిలువలతోకూడిన సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు అందిస్తూ మన్ననలుపొందాలని, భవిష్యత్తులో మరింత అభివృద్ధిసాధించాలని మిథున్‌రెడ్డి ఆకాంక్షించారు.

# బిజెపి పాలనతోనే తెలంగాణ అభివృద్ధి
**-ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు టి.ఆచారి**


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి

**ఆమనగల్లు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధించాలంటే బిజెపి పాలన రావాలని జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు, రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు తల్లోజు ఆచారి అన్నారు. దక్షిణ భారతదేశంలో బిజెపి క్షేత్రస్థాయిలో బలపడుతుందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో శుక్రవారం పార్టీ క్రియాశీలక సమావేశం జరిగింది. మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి తల్లోజు ఆచారి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్, సీనియర్ నాయకులు హాజరైనారు. ఆ సందర్భంగా పలు అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక వల్ల ప్రజాధనం పొదుపు, వక్ఫ్‌సవరణ బిల్లుతో పేదముస్లింవర్గాలకు చేకూరు ప్రయోజనం వంటి అంశాలను ఆచారి వివరించారు. అలాగే బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో చేపట్టి నమోదులో రికార్డులు సృష్టించేలా చేయాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే ధ్యేయంగా పార్టీనాయకులు కార్యకర్తలతోకలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు చేరువచేసేలా అవగాహనకల్పించాలని ఆచారి పిలుపు నిచ్చారు. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌లు వెలువడకముందే గ్రామగ్రామాన పార్టీశ్రేణులు ప్రజలతో మమేకమై భారతీయజనతాపార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను వివరించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం అందిస్తున్న సుస్థిరపాలన, సాహసోపేతమైన నిర్ణయాలు, సాధించిన దేశాభివృద్ధిని ప్రజలకు వివరించవలసిన బాధ్యతను ప్రతికార్యకర్త స్వీకరించి ముందుకు సాగాలని టి.ఆచారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మండలం బిజెపిపార్టీ అధ్యక్షులు కెకె ఎర్రవోలు శ్రీనివాస్, నాగర్‌కర్నూల్ జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ సభ్యుడు చెక్కాల లక్ష్మణ్, సింగం శీనయ్య, విజయ్‌కృష్ణ, కృష్ణయాదవ్, కృష్ణ నాయక్, చెన్నకేశవులు, ఝాన్సీ చంద్రశేఖర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెవైఎం కో-కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి నియోజకవర్గం బిజెపి పార్టీ సోషల్‌మీడియా కన్వీనర్ పద్మప్రశాంత్, ఎర్రవోలు మహేష్, చెక్కాల సాయి, కృష్ణయాదవ్, మల్లేష్ యాదవ్, వెంకటయ్య, నరేందర్‌రాథోడ్, నరేష్ నాయక్, శ్రీనివాస్, రాఘవేందర్, భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం... అపార నష్టం


వరి పంటల ౧ పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

**ధారూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
మండు వేసవిలో అకాల వర్షాలు అన్నదాతల ను కుదేలు చేశాయి. గురువారం సాయంత్రం మండలపరిధిలో నాగారం, నాగసమందర్, అల్లాపూర్, తరిగోపుల, ధారూర్‌తోపాటు పలుగ్రామాల్లో కురిసినవర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. అక్కడక్కడ మామిడికాయలు గాలివానకు రాలిపోగా, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కోతకు వచ్చిన వరి, మొక్కజొన్నతోపాటు పలు పంటలు దెబ్బతిన్నాయి. గతసంవత్సరంకంటే ధాన్యందిగుబడి కొంత పెరిగిం దని సంతోషించి క్షణకాలం కాకముందే ఈపరిస్థితి వచ్చిందని రైతులు వాపోయారు. శుక్రవారం వికారాబాద్ బిజెపి కోఆర్డినేటర్, దిశాకమిటీ మెంబర్ వడ్ల నందు మండలపార్టీ అధ్యక్షులు రాజునాయక్, స్థానిక నాయకులతో కలిసి నాగసమందర్, అల్లాపూర్ తదితర గ్రామాలలో పంటల ౧ పరిశీలించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే నష్టపోయినరైతులకు ఎకరాకు రూ.25వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాండుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షులు రవీందర్‌గౌడ్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయిగౌడ్, మాజీసర్పంచ్‌లు పరమేష్, యాదగిరి, సీనియర్‌నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
**-మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నర్సింలుగౌడ్**



కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న మండలకాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలుగౌడ్

**బొంరాస్‌పేట్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
అన్నదాత అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలుగౌడ్ అన్నారు. శుక్రవారం నాగిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ మహిళాసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలుకేంద్రాన్ని మండల కాంగ్రెస్ ముఖ్యనేతలతో కల్సి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల అభివృద్ధి సంక్షేమానికై అనేకకార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. రైతురుణమాఫీ, రైతునేస్తం, పంటబోనస్, భూభారతి, సబ్సిడీలపై వ్యవసాయ పరికరాలు, ఎరువులు, విత్తనాలు, మద్దతుధర ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రప్రభుత్వం అన్నదాతల అభివృద్ధికై కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. మధ్య దళారుల ను ఆశ్రయించి అన్నదాతలు మోసపోరాదని భావించి వారుపండించిన ధాన్యానికి మద్దతుధర కల్పించడం కోసమే ప్రభుత్వం వరి కొ నుగోలుకేంద్రాల ౧ ఏర్పాటుచేసిందని ఆయన తెలిపారు. ఈకేంద్రాలలో ఏ గ్రేడ్ రకం వరికి 2320/- రూపాయలు బి గ్రేడ్ రకం వరికి 2300/- రూపాయలు ప్రభుత్వం మద్దతుధర చెల్లిస్తున్నట్టు ఆయన తెలిపారు. అందుకోసం రైతులు తాముపండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొ నుగోలు కేంద్రాలలోనే విక్రయించి కేంద్రాల ౧ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన కాంగ్రెస్ నాయకుల ౧ గ్రామ మహిళాసంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు శేరీ రాజేష్‌రెడ్డి, జయకృష్ణ, రామచంద్రారెడ్డి, వెంకట్‌రాములుగౌడ్, బలిజ మల్లేశ్, ఏపిఎం సాయన్న గ్రామ మహిళాసంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సును పునరుద్ధరించాలని మేడ్చల్ డిఎంకు బిజెపి నాయకుల వినతి


మేడ్చల్ డిఎం సుధాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**మేడ్చల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
మేడ్చల్ నుండి గిర్మాపూర్ గ్రామం వరకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ మేడ్చల్ బస్ డిపో మేనేజర్ సుధాకర్‌కు బిజెపి నాయకులు బండి విష్ణుగౌడ్, రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మేడ్చల్‌లోని రైల్వే బ్రిడ్జి నిర్మాణం వలన గత నాలుగు సంవత్సరాల నుండి గిర్మాపూర్‌కు బస్సుల రాకపోకలు నిలిచిపోయాయని, ఎట్టకేలకు రైల్వే బ్రిడ్జి పనులు కొలిక్కి రావడంతో బ్రిడ్జి నుండి వాహనాల రాకపోకలకు అవకాశం ఏర్పడిందని వినతిలో పేర్కొన్నారు. బస్సు నడవడానికి కూడ అవకాశం ఉన్నందున తిరిగి ఆర్టీసీ బస్సును ప్రారంభించాలన్నారు. సంవత్సరాలుగా బస్సు లేకపోవడంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పాలీటెక్నిక్ కళాశాలకు వచ్చే విద్యార్థులు కూడ నిత్య నరకం చూశారని, వెంటనే బస్సును పునరుద్ధరించి గతంలో మాదిరిగా సర్వీసులను నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపినాయకులు జాకట ప్రేమ్‌దాస్, వంగేటి హనుమంత్‌రెడ్డి, బండి బాబుగౌడ్, వంగేటి మల్లారెడ్డి, ముక్కెర మురళీ, శ్రీపాల్‌రెడ్డి, వంశీరెడ్డి, రాగం అర్జున్, రాగం ఆనంద్, గౌలికర్ మహేష్ పాల్గొన్నారు.

## రైతుల తలరాత మార్చిన ఘనత కెసిఆర్‌దే
**-మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**


వరంగల్ సభ పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
రైతులకోసం అహర్నిశలు కష్టపడి రైతుల తలరాత మార్చిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొడంగల్‌లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఈనెల 27న బిఆర్ఎస్ పార్టీ వజ్రోత్సవ వేడుకల గోడపత్రికను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలుగడుస్తుందని అందుకోసం వరంగల్‌లో 10లక్షలమందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం నుంచి ప్రతి మండలంలో 3 వేలమందికిగాను బస్సులు, తుఫాన్ వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్‌లోని సభకు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దామోదర్‌రెడ్డి, మధుసుదన్‌యాదవ్, విష్ణువర్దన్‌రెడ్డి, రమేష్ బాబు, కవిత, నర్మద, తమ్మలి బాల్‌రాజ్, నారాయణరెడ్డి, కోట్ల యాదగిరి, ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, భీములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చందనవెల్లిలో రక్తదాన శిబిరం

**షాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
రోటరీక్లబ్ ఆఫ్ చందానగర్ ఆధ్వర్యంలో షాబాద్‌మండలం చందనవెల్లి గ్రామంలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సర్వీస్ ప్రాజెక్ట్ చైర్మన్ చేవెళ్ల స్వామి తెలిపారు. తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తం సేకరిస్తున్నట్లు సేకరిస్తున్నామన్నారు. గ్రామంలోని మహిళాసంఘంభవనంలో ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 1:30వరకు రక్తదానశిబిరం కొనసాగుతుందని, కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ రక్తాన్ని దానం చేసి మరొకరి ప్రాణాన్ని కాపాడే దాంట్లో పాలుపంచుకోవాలని ఆయన కోరారు.

# పనిచేయని నిఘా నేత్రాలు..!


నాగారంలో పనిచెయ్యని సిసి కెమెరా

**ధారూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
నేరసంఘటనలు, రోడ్డుప్రమాదాలు చోటుచేసుకున్న సమయాల్లో పోలీసు విచారణకు వీడియో రికార్డుల ఫుటేజీలు ఎంతో ఉపయోగపడతాయి. అందుకే పోలీసుశాఖ, ప్రభుత్వం సిసి కెమెరాల ఏర్పాటును ప్రోత్సహిస్తాయి. ఇంత కీలకమైన సిసి కెమెరాలు ఏర్పాటుచేశారు. కాని వాటి నిర్వహణను పట్టించుకునే నాథుడులేదు. ఇదిలా ఉంటే స్థానికంగా ఉండే పోలీసు అధికారులు వీటి ఏర్పాటులో అప్పట్లో కీలకంగా వ్యవహరించారు. మండలంలోని ప్రజాప్రతినిధుల, దాతలసహకారంతో డబ్బుల సేకరణ జరిగింది. ఇలా అనేకగ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుచేశారు. ఏర్పాటైన తొలిరోజుల్లో కొంత వరకు బాగానే పనిచేశాయి. కొన్ని చోరీలు సహితం ఈ కెమెరాలవల్ల పోలీసు అధికారులు ఛేదించగలిగారు. ప్రారంభంలో కొంత ఊరటనిచ్చినప్పటికీ పర్యవేక్షణ లేకపోవడంతో నిఘావ్యవస్థ మూలనచేరింది. మండలపరిధిలోని నాగారం, మున్నూరు సోమరం తదితర గ్రామాల్లో చిన్నచిన్న లోపాలతో కెమెరాలు పనిచేయడంలేదు. ఇదే అదనుగా దొంగలు రెచ్చిపోతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులుస్పందించి కెమెరాలను మరమ్మతులు చేయించాలని గ్రామాల్లో నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

## దేవాలయ అభివృద్ధికి విరాళం
**-ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన బిజెపి నేత అందె బాబయ్య**

**షాద్‌నగర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
ఫరూఖ్‌నగర్ మండలం ఎంకన్నగూడ తండాలోగల సేవాలాల్ మహారాజ్ దేవాలయ అభివృద్ధి కోసం బిజెపి షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జి అందె బాబయ్య రూ.25వేలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్థులు బాబయ్యను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన ఆధ్యాత్మికవిశ్వాసాలకు ప్రతీకగానిలిచే సేవాలాల్ మహారాజ్ దేవాలయ అభివృద్ధి కోసం ముందుకు రావడం సంతోషంగా ఉందని, బాబయ్య దాతృత్వం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం అందె బాబయ్య మాట్లాడుతూ గిరిజన సమాజం మనదేశపు మూలస్తంభం అని, వారి సంస్కృతి, సంప్రదాయాలు అపారమైన గౌరవానికి చిహ్నమని, సేవాలాల్ ఆశీస్సులతో గిరిజనుల సంక్షేమం, ఆధ్యాత్మిక అభివృద్ధికి బిజెపి ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వంశీకృష్ణ, ప్రశాంత్‌ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌పార్టీ ముఖ్య నాయకుల సమావేశం
**-బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్**

**కోట్‌పల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త;**
ఈనెల 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభపై శనివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గేట్ సమీపంలో ఉన్న మైటీ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10గంటలకు బిఆర్ఎస్‌పార్టీ నాయకులకు అవగాహన కల్పించడానికి మండల ముఖ్య నాయకుల సమావేశం మండల నూతనకమిటీ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని కోట్‌పల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ తెలిపారు. ఈసమావేశానికి వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొంటున్నారని అన్నారు. ఈసమావేశానికి సహకార సంఘం చైర్మన్ మాజీ వ్యవసాయకమిటీ చైర్మన్, మాజీ వైస్ ఎంపిపి, సర్పంచుల సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీసర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

## నందివనపర్తిలో ఆయుర్వేద వైద్య శిబిరం


నందివనపర్తి ఉచిత వైద్యశిబిరంలో వైద్యాధికారులు గ్రామస్థులు

**యాచారం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
యాచారం మండలపరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఆయుర్వేద వైద్యురాలు ఇందిరా ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిచారు. కార్యక్రమంలో రోగులకు రక్తపరీక్షలు ఉచితంగా నిర్వహించారు. 120 మందిరోగులకు మందులు ఉచితంగా పంపిణీచేశారు. వాతం వ్యాధులు, మోకాళ్లనొప్పులు, చర్మవ్యాధులు, స్త్రీవ్యాధులకు సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది డి.రాములు, అటెండర్ సాయమ్మ, అటెండర్ ఆశా వర్కర్ అలివేలు, ప్రమీల, సైదమ్మ గ్రామస్థులు రామ్‌రెడ్డి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
**-కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్**


మహిళాసంఘం భవనానికి భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కొడంగల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హుస్నాబాద్‌లో మహిళాసంఘం భవన నిర్మాణానికి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు టి.భీమయ్యతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళల సంక్షేమాని ్న విస్మరించిందని, అలాటిది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికోసం ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగా మహాలక్ష్మీ పథకం దా ్వరా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతిపథకంద్వారా రూ.500లకే గ్యాస్ సిలిండర్‌లను అందిస్తున్నదని, వీటితోపాటు మహిళాక్యాంటీన్‌లు, ఇందిరమ్మ ఇళ్లు, రుణాలపంపిణీ తదితరపథకాలను అందిస్తూ, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగంచేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. కాగా తమ గ్రామానికి మహిళాసంఘం భవనానికి నిధులు మంజూరీ చేసిన సిఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డిలకు మహిళాసంఘాల సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, మల్లిఖార్జున్‌లతో పాటు మహిళాసంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**కొడంగల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక స్టేషన్ ఆఫీసర్ పి.ప్రబాకర్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కొడంగల్‌పట్టణ శివారులోని సందీప్‌భారత్ గ్యాస్, గ్రామీణ విత్రక ఎల్‌పిజి గోడౌన్‌ను తనిఖీ చేసి అందులో పని చేస్తున్న సిబ్బందికి డెలివరీ బాయ్స్‌కు, ప్రజలకు ఎల్పీజీ గ్యాస్ అగ్ని ప్రమాదాల నివారణపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో నివారణచర్యల గురించి ప్రయోగాత్మకంగాచేసి చూపించి అవగాహన కల్పించారు. డెలివరీ బాయ్ ్స ప్రతి ఇంటికి వెళ్లిన సమయంలో ప్రజలకు తగు జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక అగ్నిమాపకకేంద్రం 101కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపకసిబ్బంది సయ్యద్ మతీన్, ఐ.శ్రీనివాస్, ఎస్.చంద్రయ్య, వి.రాధాకృష్ణ, కె.శివప్రసాద్, కె.సుందర్‌జీ పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానం

**షాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
షాబాద్‌మండలంలోని మొగిలిగిద్ద గురుకులపాఠశాలలో విద్యార్థినులకు శుక్రవారం కరాటే బెల్టులు, ధ్రువ పత్రాలను అందజేశారు. షాబాద్ క్రైట్ కళాశాల ప్రాంగణంలోని మొగిలిగిద్ద ఏంజెపి(మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల) పాఠశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థినులకు బెల్టులు, ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివరంజని, పిఈటిలు నాగజ్యోతి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.